

## సొగసరి

చీరకట్టులో మెరిసిన
తెలుగుదనం, క్రొంగొత్త సొగసులతో
అరవిరిసిన పడచుదనం, అచ్చమైన
తెలుగు అందానికి ప్రతీక నీవే ప్రియా'
అని అనిపించేలా అందాలొలుకుతోంది సంగీత

# విలీనం అయిన శివార్ల మాస్టర్‌ప్లాన్‌పై హెచ్‌ఎండిఎ చర్చలు

## ప్రభుత్వ అధికారులనుంచి అభిప్రాయసేకరణ

**ప్రభాతవార్త,సిటీబ్యూరో, హైదరాబాద్, జూన్ 21 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీగా ఆవిర్భవించిన అనంతరం హెచ్‌ఎండిఎ పరిధిని కూడా విస్తరించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా శివారు మున్సిపాలిటీలు, పంచాయితీలను కూడా హైదరాబాద్ మెట్రో డెవలెప్‌మెంట్ అథారిటీ (హెచఎండిఎ)లో విలీనం అయిన సంగతి తెలిసిందే. శివార్లనుంచి విలీనం చేసుకున్న ఈ మున్సిపాలిటీలు, పంచాయితీలపరిధిలో హెచ్‌ఎండిఎ మాస్టర్‌ప్లాన్ రూపొందించేందుకు సోమవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో హెచ్‌ఎండిఎ కమిషనర్ సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి టిఎస్ అప్పారావు, ఇపిటిఆర్ఐడైరెక్టర్ జనరల్ ఇంద్రజీత్‌పాల్, ఎపిసిపిడిసిఎల్ సిఎండి ఎంటి కృష్ణబాబు, మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్‌పార్క్‌లో జరిగిన ఈసమావేశంలో మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో హెచ్‌ఎండిఎపరంగా కల్పించాల్సిన వనరులు, ఆయా ప్రాంతాల్లో ప్రస్తుతం నెలకొన్న స్థితిగతులు, హెచ్‌ఎండిఎ పరిధిలోనికి వచ్చిన తరువాత చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో శివార్లలోని మున్సిపల్ అధికారులు, జోనల్ కమిషనర్లు, పంచాయితీల అధికారులు, ప్లానింగ్ విభాగం ప్రత్యేక అధికారులు మొత్తం హాజరై తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర నివేదికను తయారుచేస్తామని, శివార్లలో మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో ఈ అంశాలు పరిగణనలోనికితీసుకోవడం జరుగుతుందని హెచ్‌ఎండిఎ కమిషనర్ ఆచార్య ఈ సందర్భంగా వెల్లడించారు.




హెచ్‌ఎండిఎలో విలీనం అయిన కొత్త ఏరియా మాస్టర్‌ప్లాన్‌పై సంప్రదింపుల కమిటీతో సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ బి.పి.ఆచార్య

## ప్రతిష్టాత్మక పసిఫిక్ ఏషియా డాటామైనింగ్ కాన్ఫరెన్స్‌కు వేదికైన త్రిపుల్‌ఐటి

**గచ్చిబౌలి, జూన్ 21 ప్రభాతవార్త:** భారత దేశంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక పసిఫిక్ ఏషియా డాటా మైనింగ్ కాన్ఫరెన్స్‌కు త్రిపుల్ ఐటి వేదికైంది. ఆదివారం గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ (త్రిపుల్‌ఐటి)లో 14వ పసిఫిక్ ఏసియా నాలెడ్జ్ డిస్కవరీ అండ్ డాటా మైనింగ్ కాన్ఫరెన్స్ ఘనంగా ప్రారంభమైంది. 1997వ సంవత్సరం నుంచి యేటా నిర్వహిస్తున్న ఈసదస్సును దేశంలోనే తొలిసారిగా ఇక్కడ నిర్వహిస్తున్నారు. ఈనెల 24వ తేదీవరకు కొనసాగనున్న ఈసదస్సులో దాదాపు 20 దేశాలనుంచి విచ్చేసిన 130మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. మన దేశానికి చెందిన డాటామైనింగ్ నిపుణులతో కలిపి దాదాపు మూడువందల మంది ప్రతినిధులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించనున్నారు. ఈసందర్భంగా ఆదివారం త్రిపుల్ ఐటిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో త్రిపుల్‌ఐటి డైరెక్టర్ రాజీవ్‌సింఘాల్ మాట్లాడుతూ డాటా మైనింగ్ రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే పసిఫిక్ ఏషియా సదస్సును దేశంలోనే మొట్టమొదటిసారిగా త్రిపుల్ ఐటిలో నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ రాజీవ్‌బగ్గా, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

# బిల్లు వివాదాలతో 'ప్రజావాణి'కి పెరిగిన రద్దీ

**ప్రభాతవార్త, సిటీబ్యూరో, హైదరాబాద్, జూన్ 21 :** మంచినీటిసరఫరా, మురుగు నీటిపారుదల సమస్యలతోపాటు బిల్లు వివాదాలను కూడా పరిష్కరించేందుకు జలమండలి నిర్వహిస్తున్న ప్రజావాణికి ఈ వారం అత్యధిక స్పందన లభించింది. జలమండలి ప్రధాన కార్యాలయం, సైనిక్‌పురి డివిజన కేంద్రాల్లో నిర్వహించిన ప్రజావాణికి అత్యధికంగా ఫిర్యాదులు అందాయి. సైనిక్‌పురి కేంద్రంలో 34 ఫిర్యాదులు అందగా, జలమండలి ప్రధాన కార్యాలయంలో 69 ఫిర్యాదులు అందాయి. ఖైరతాబాద్‌లో అప్పటికప్పుడు 40 ఫిర్యాదులను పరిష్కరించారు. మొత్తం అన్ని డివిజన్ కేంద్రాల్లో 139 ఫిర్యాదులు అందగా వాటిలో 51 ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు. గోషామహల్, రెడ్‌హిల్స్, నారాయణగూడ, ఎస్.ఆర్.నగర్,మారేడ్‌పల్లి, కెపిహెచ్‌బి, ఎన్టీఆర్‌నగర్, చందానగర్, బుద్వేల్, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో ఈఫిర్యాదుల స్వీకరణ చేపట్టి పూర్తిచేశారు. ఎక్కువశాతం ఫిర్యాదులు హుమాయూన్‌నగర్, జూబ్లిహిల్స్, గోల్కొండ, రెడ్‌హిల్స్,మూసాపేట్, జహనుమా, సనత్ నగర్, ఆల్వాల్, కూకట్‌పల్లి, ఎల్.బి.నగర్, ఎర్రగడ్డ ప్రాంతాలనుంచి అత్యధికంగా అందాయి. బిలల్ల వివాదాలు, వన్‌టైమ్ సెటిల్‌మెంట్, కొత్త మంచినీటి కనెక్షన్లకు దరఖాస్తులు, యాజమాన్య పేరు మార్పిడి, మీటర్ వివాదాలు, మురుగునీటి సమస్యలతో హోరెత్తింది. అలాగే అన్ని డివిజన్ కేంద్రాల్లో ఎక్కువ ఫిర్యాదులు బిల్లు వివాదాలపైనే రావడంతో పెద్దమొత్తంలో ఉన్న బిల్లు బకాయిల సెటిల్‌మెంట్‌లను డివిజన్ అధికారులు బోర్డు ప్రధా న కార్యాలయానికి బదలాయించారు. సోమవారం ఖైరతాబాద్ కార్యాలయంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో రెవె న్యూ విభాగం ఛీఫ్ జనరల్ మేనేజర్ డి.సుందరరామిరెడ్డి, సింగిల్ విండో జిఎం ఆనంద్‌స్వరూప్ ఇతర అధికారులు పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న రెవెన్యూ సిజిఎం సుందరరామిరెడ్డి, సింగిల్‌విండో జిఎం ఆనంద్ స్వరూప్

## ఉప రాష్ట్రపతి రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**ప్రభాతవార్త,సిటీబ్యూరో, హైదరాబాద్,జూన్ 21:** ఉప రాష్ట్రపతి రాక సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర పోలీసు కమిషనర్ ఎకె.ఖాన్ ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి శిల్ప కళావేదిక, హైటెక్‌సిటీ, మాదాపూర్ రహదారుల మధ్య ఉదయం 11గంటల నుంచి 11.40గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయి. ఎయిర్‌పోర్ట్, పిఎన్‌టి జంక్షన్, శ్యామ్‌లాల్ బిల్డింగ్, హెచ్‌పిఎస్, బేగంపేట ఫ్లైఓవర్, గ్రీన్ లాండ్స్, పంజగుట్ట ఫ్లైఓవర్, పంజగుట్ట గ్రేవ్ యార్డ్, శ్రీనగర్ టి-జంక్షన్, గ్రీన్ మాస్క్, కెబిఆర్ పార్క్, జూబ్లిహిల్స్ చెక్‌పోస్ట్, రోడ్‌నెం.36/10, మాదాపూర్ పిఎస్‌ల మధ్య రహదారులపై ట్రాఫిక్ ఉంటాయి.

# పాతబస్తీలో శ్రీకృష్ణ కమిటీ

**చాంద్రాయణగుట్ట, జూన్ 21, ప్రభాతవార్త:** పాతబస్తీలోని వివిధ ప్రాంతాలలో సోమవారం సాయంత్రం శ్రీ కృష్ణ కమిటీ సభ్యులు పర్యటించి ప్రజల అబిప్రాయాలను సేకరించారు. శ్రీ కృష్ణ కమిటీ సభ్యురాలు ప్రొఫెసర్ రవీంద్ర కౌర్, కమిటీ కన్సల్టెంట్ డాక్టర్ అమిత్ మోత్వానిలు పాతబస్తీలోని మురాద్ మహాల్ కమ్యూనిటీ హాల్, తలాబ్‌కట్ట, నషేమాన్‌నగర్, చార్మినార్ సమీపంలోని కోవా కార్యాలయం, మక్కా మసీదు వెనుక ఉన్న మహాజీరోంకి క్యాంప్ ప్రాంతాలలో పర్యటించి ప్రజల అబిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మహిళలు తెలంగాణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చినా, రాకున్నా మా బతుకులు ఇంతేనని కమిటీ సభ్యుల ముందు పాతబస్తీకి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## హైవేపై ట్రాలీఆటో ట్రయల్...అనుకోనిది జరిగితే అటో ఇటో!



ఫోటో: శ్రీధర్

బోయిన్‌పల్లి మార్కెట్‌యార్డు నుంచి కూరగాయల వ్యాపారం చేసుకుని తమ ఇంటికి చేరుకోవడానికి మహిళలు పడుతున్న పాట్లు


కంచి షాపింగ్ మాల్ వారి
కళ్యాణమస్తు

కంచి
షాపింగ్ మాల్

☞ మా వద్ద వివాహాది శుభకార్యములకు
కావలసిన అన్ని రకముల

★ కంచి పట్టు, ధర్మవరం, ఆరణి, బెనారస్, రాజ్‌కోట్, సాముద్రిక పట్టు, నవరత్న పట్టు, ఉప్పాడ, గద్వాల్, కొత్తకోట, నారాయణపేట, వెంకటగిరి, కోయంబత్తూర్, కలకత్తా ఫ్యాన్సీ వర్క్స్, కోటా వర్క్స్ శారీస్ మరియు రేమాండ్ డిగ్‌జామ్ OCM సూటింగ్ & షర్టింగ్ రెడీమేడ్ మెన్స్‌వేర్, లేడీస్ టాప్స్ & లెగ్గింగ్స్ డ్రస్ మెటీరియల్స్, బెడ్‌షీట్స్, పెట్టుబడి చీరలు హోల్‌సేల్ రేట్లకు లభించును.
సరికొత్త స్టాక్ వచ్చినది, రిటైల్ వ్యాపారస్తులు సంప్రదించండి.
కొన్నిరకముల వస్త్రములపై 50% డిస్కౌంట్ కలదు.

✳ We Accept all Credit Cards
✳ Sunday open
✳ Car Parking Available

నోట్: మార్కెట్ రేట్లకంటే తక్కువ ధరలు లేనిచో మనీ వాపస్

కంచి
షాపింగ్ మాల్

శ్రీ కృష్ణ స్వీట్స్ వెనుక, అమీర్‌పేట, హైదరాబాద్.
ఫోన్: 66562531, 64512269